నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

మంగళవారం 17 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 17, 2023 | JOGULAMBA GADWAL | పేజీలు PAGES : 12


# బ్రహ్మచారిణీదేవీగా జోగులాంబ

- అన్నపూర్ణ అవతారంలో జములమ్మ..
- వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- భక్తజనసంద్రంగా మారిన ఆలయాలు
- శక్తిపీఠంలో అలరించిన చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన
- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన వేదపండితులు

8లో..



బ్రహ్మచారిణీదేవి అలంకరణలో దర్శనమిస్తున్న జోగులాంబ

వివరాలు 8లో..

తెలంగాణ సిద్ధించాక స్వరాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రతి పల్లె అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నది. పలు సంక్షేమ పథకాలతో సాగుకు, కులవృత్తులకు ఊతమిచ్చిన సర్కారు ఇటీవల క్రీడాప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మైదానాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మరుగునపడిన క్రీడాకారులకు అవకాశం లభించింది. క్రీడల్లో ప్రతిభ గల వారిని గుర్తించి వారికి అండగా ఉంటూ అన్ని విధాలా ప్రోత్సహించేందుకు సర్కారు సన్నద్ధమైంది. ఈక్రమంలో ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆటలకు అనువైన స్థలాన్ని గుర్తించి మైదానాలను ఏర్పాటు చేశారు. ఇలా జిల్లా మొత్తంగా ప్రభుత్వం 356 క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ఆటలకు అవసరమైన సామగ్రిని సైతం సమకూర్చింది. అందుకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను ఇదివరకే ఆయా మండలకేంద్రాలకు సరఫరా చేయగా.. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి పంపిణీ చేశారు. క్రీడలపై ప్రభుత్వం చూపుతున్న చొరవకు జిల్లా వ్యాప్తంగా యువత హర్షం వ్యక్తం చేస్తున్నది. గద్వాల టౌన్, అక్టోబర్ 16 :

- గ్రామీణ క్రీడాకారులకు ఊతమిచ్చిన సర్కారు..

3

# క్రీడలకు ప్రాధాన్యం

- జిల్లా వ్యాప్తంగా 354 క్రీడాప్రాంగణాలు ఏర్పాటు
- ఆటలపై ఎక్కువ మక్కువ చూపుతున్న యువత
- 23 క్రీడా పరికరాలతో కిట్..
- ముగిసిన స్పోర్ట్స్ కిట్ల పంపిణీ ప్రక్రియ





# అద్భుత కట్టడాల సృష్టికర్తలు సగరులు

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తిలో సగరుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల బేజారు

- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- స్వరాష్ట్రంలోనే గద్వాల అభివృద్ధి : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కారెక్కిన గార్లపాడ్, ఖమ్మంపాడ్, చెనుగోనిపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

8

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలు బేజారవుతున్నాయని, ఈక్రమంలో పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల మండలం చెనుగోనిపల్లి, ధరూర్ మండలం గార్లపాడ్, ధరూర్ మండలం బోయలగూడెం, గట్టు మండలం కోతులగిద్దకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

- గద్వాల, అక్టోబర్ 16



చెనుగోనిపల్లికి చెందిన నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# బాధ్యతగా వ్యవహరించాలి

వివరాలు 8లో..

- సమస్యల పరిష్కారానికే ప్రజావాణి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి
- మీడియా సెంటర్ పరిశీలన



మీడియా సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్